ప్రజాశక్తి
గురువారం 12 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

## కరెంటు కోతలపై కర్షకుల కన్నెర్ర

- కోమటికుంట విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి
- వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని అధికారుల హామీ

విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న రైతులు

**ప్రజాశక్తి-మార్కాపురం**

గత నాలుగు రోజులుగా విద్యుత్ కోతలు అధికమయ్యాయి. వ్యవసాయ రంగానికి సరఫరా అవుతున్న తొమ్మిది గంటల్లో నాలుగు లేదా ఐదు గంటలకు తగ్గించారు. అది కూడా ఎప్పుడు ఇస్తారో తెలియదు. విద్యుత్ సరఫరా సమయంలోనూ పలుమార్లు అంతరాయం కలుగుతుండటంతో రైతన్నలు విసిగిపోయారు. సకాలంలో పంటలకు నీటి తడులు అందించలేక ఎండబెట్టుకోవాల్సి వస్తోంది. కోపోద్రిక్తులైన రైతన్నలు మార్కాపురం మండలంలోని కోమటికుంట విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బుధవారం ముట్టడించారు. కంభం-మార్కాపురం రహదారిపై రాస్తారోకో చేపట్టారు. వందలాది వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులతో పాటు విద్యుత్ అధికారులు డిఇఇ సియానాయక్, ఏఇ సుబ్బరాయుడు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ డిఇఇ సి.సియానాయక్ మాట్లాడుతూ విద్యుత్ ▶ 2లో

కేంద్ర బృందంతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

## బాపట్లకు జాతీయ స్థాయి అవార్డు

▶ 8లో

## పూర్తయిన గృహాలు 18,278..

- 'పేదలందరికీ ఇళ్లు పథకం'లో జిల్లాకు మంజూరైంది 73,993..
- పూర్తవ్వాల్సిన గృహాలు 55 వేలకుపైనే...
- అరకొర నిధులతోనే సమస్య
- చీమకుర్తి, కేవీపాలెంలో నేడు లాంఛనంగా జగనన్న ఇళ్లు ప్రారంభం

చీమకుర్తి మండలం, కెవిపాలెంలో గురువారం ప్రారంభించనున్న జగనన్న కాలనీ ఇళ్లు

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

**నవతర్నాలలో భాగంగా పేదలందరికీ ఇళ్లు పథకంలో చేపట్టి పూర్తి చేసిన ఇళ్లను సిఎం జగన్ గురువారం కాకినాడలో లాం ఛనంగా ప్రారంభించనున్నారు. జిల్లాలోనూ చీమకుర్తి మండలం, కేవీపాలెంలో పూర్తిచేసిన కాలనీలోని ఇళ్లను మంత్రులు, ప్రజాప్రతి నిధులు గురువారం ప్రారంభించనున్నారు. అందుకు గృహనిర్మాణ శాఖ అన్ని ఏర్పాట్లూ చేసింది. నాలుగున్నరేళ్లుగా ఈ పథకం ఆగుతూసాగుతూ వచ్చింది. జిల్లాలో భారీ ఆశలతో పేదల కోసం చేపట్టిన ఇళ్లు పూర్తి చేయడం ప్రహసనంగా మారింది.**

మంజూరు చేసిన ఇళ్లలో కొద్ది శాతమే పూర్తి చేయ గలిగారు. కారణాలు అనేకం ఉన్నాయి. పేదల కోసం పెద్దఎత్తున లేఅవుట్లు వేశారు. కేవలం సెంటు, సెంటున్నర మాత్రమే ఇచ్చారు. వీటిల్లో ఇళ్లు కట్టుకోవడానికి ముందు పేదలు ఇబ్బంది పడుతున్నారు. చాలీచాలని స్థలం ఇచ్చారు. ఎక్కడో కొండల్లోనూ ఇలాగే చేశారు. దీంతో పేదలకు ఆ స్థలంలో ఇల్లు కట్టుకోవ డానికి ఇష్టంగా లేదు. దీంతో జగనన్న కాలనీలకు గ్రహణం పట్టింది. జిల్లాలో 68,681 ఇళ్లు మంజూరు చేశారు. కోర్టు వివాదాలతో 15,954 ఇళ్లు నిలిచిపోయాయి. ఇప్పటి వరకూ 18,278 ఇళ్లను పూర్తి చేశారు. ఇంకా 50 వేలకు పైగానే ఇళ్లు పూర్తికావాల్సి ఉంది. ఎప్పటిలోగా అంటే చెప్పలేని పరిస్థితి. కాలనీల్లో చాలాచోట్ల నీళ్లు లేవు. సిమెంటు ధరలు పెరిగాయి. ఇచ్చే రూ.లక్షన్నర చాలడం లేదు. చాలా చోట్ల కాలనీల్లో మెరకలు పోయడానికే పేదలు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక అన్ని రకాల నిర్మాణ వస్తువుల ధరలు పెరిగాయి. చాలా కాలనీల్లో పునాదుల వరకూ వేసుకొని మధ్యలో ఆపేశారు. కొన్ని శ్లాబులు వరకూ చేరాయి. అక్కడ ఆగినవీ ఉన్నాయి. ఇంకా మొదలు పెట్టని ఇళ్లు కూడా ఉన్నాయి. పునాదులు వేయాలంటేనే కనీసం చేతిలో లక్ష అవసరం ఉంది. కూలీల ధరలు పెరిగాయి. కొందరు బేల్దారీ పనులు చేసుకునే పేదలు వాళ్లే కట్టుకుంటున్నారు. ఇంకా ఇసుక ధరలు పెరిగాయి. సిమెంటు, కంకర, ఇనుము ధరలు చెప్పే పరిస్థితి లేదు. ప్రభుత్వం నుంచి దశలవారీగా ఇచ్చే బిల్లులు సగానికి కూడా చాలడం లేదు. నివాసానికి అనుకూలంగా పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలంటే కనీసం రూ.8 లక్షలు వరకూ ఖర్చవుతుందని అంచనా. ప్రభుత్వం ఒక్కో ఇంటికి అన్ని కలుపుకొని రూ.1.80 లక్షలు ఇస్తోంది. ఇవి కూడా దశలవారీగానే ఇస్తారు. చాలా మందికి బిల్లులు రాక కూడా పనులు ఆపేశారు. ఈ రోజుల్లో నిర్మాణం అంటే ఎవరికీ తెలియది కాదు. సెంటున్నర స్థలం ఇచ్చారు. కాలనీల్లో కనీస సౌకర్యాలు లేవు. ఇల్లు కట్టుకోవాలంటూ అధికారులు ఒత్తిళ్లు చేస్తుంటారు. లబ్ధిదారుల పరిస్థితి చూస్తే ఆర్థిక ఇబ్బందులతో ఇళ్లు మొదలు పెట్టి పూర్తి చేసుకోలేకపోతున్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్లు పూర్తయిన గణాంకాలను పరిశీలిస్తేనే.. వాటిపై ప్రభుత్వం ఇచ్చే నిధులు ఏ మేరకు సరిపోతున్నాయనేది విదితమవుతోంది.

## సొసైటీ రైతుల భూముల్లో ఇసుక అక్రమ తవ్వకాలు

- కావూరివారిపాలెంలో పరిశీలించిన రైతుల పోరాట కమిటీ ప్రతినిధులు
- ఇసుక మాఫియాపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్

కావూరివారిపాలెంలో భూములను పరిశీలిస్తున్న రైతుల పోరాట కమిటీ ప్రతినిధులు

**ప్రజాశక్తి-చీరాల**

ఎస్సీ, ఎస్టీ, ఎస్టీ, బీసీ సొసైటీ రైతుల భూముల్లో క్రయవిక్రయాలు చట్టరీత్యా నేరమని, ఆ భూములలో ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న దళారులపై ప్రభుత్వం క్రిమినల్ కేసులు నమోదు చేసి.. పంట భూములను రక్షించాలని రైతుల పోరాట కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. మండలంలోని కావూరివారిపాలెం పంచాయతీ పరిధిలో సొసైటీ రైతుల భూముల్లో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాల భూములను బుధవారం ఆ ప్రాంత చిన్న సన్నకారు రైతులకు మద్దతుగా కమిటీ ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల భూములకు రక్షణ కల్పించాల్సిన అధికార పార్టీ నేతలు తమ పదవులను అడ్డం పెట్టుకొని ఇసుక అక్రమ దందాకు పాల్పడుతున్నారని విమర్శించారు. మంత్రి మేరుగ నాగార్జున, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అండదండలతో వారి అనుచరులు ఇష్టారీతిన రైతుల భూములను జెసిబిలతో రాత్రికి రాత్రి తవ్వకాలు జరిపి లారీల ద్వారా ఇసుకను ఊర్లు దాటించేస్తున్నారని అన్నారు. మరో వైపు రాయల్ మెరైన్ ఆక్వా పరిశ్రమ నుండి వెలువడుతున్న వ్యర్థాలను భూముల లోకి వదలడం వల్ల భూగర్భజలాలన్నీ కలుషితమై ఉప్పునీరుగా మారి.. పంట భూములు పూర్తిగా దెబ్బతింటున్నాయన్నారు. సోమవారం స్పందనలో కలెక్టర్‌ను సంప్రదించి రైతుల సమస్యలను వివరిస్తామన్నారు. తక్షణమే ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతి నిధులు రైతుల భూములను పరిశీలించి.. పంట పొలాలను రక్షించి.. రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులందరితో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేసేందుకు సన్నాహాలు చేస్తామని హెచ్చరించారు. కమిటీ పోరాటానికి సిపిఎం నాయకులు ఎన్.బాబూరావు, పి.కొండయ్య, ప్రజా వేదిక నాయకులు గుమ్మడి ఏసు రత్నం, ఊటుకూరు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు గజవల్లి శ్రీను మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కావూరివారిపాలెం మాజీ ఎంపిటిసి శ్రీనివాసరావు, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, అనపర్తి రత్నబాబు, పులిపాటి శేఖర్, కొండ్రు రత్నబాబు, మంచాల తారకరాముడు, దుడ్డు అంకమ్మరావు, పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.

వైసిపి నేతలతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న విజయసాయిరెడ్డి

## విజయసాయిరెడ్డితో వైసిపి నేతల భేటీ

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి నెల్లూరు వెళుతూ మార్గమధ్యలో స్థానిక వల్లూరు సమీపంలోని ఓ హోటల్‌లో బుధవారం ఉదయం అల్పాహారం కోసం ఆగారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు వైసిపి నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, కొండపి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు, టిటిడి పాలకమండలి సభ్యులు శిద్దా సుధీర్, ఆయన్ను కలిశారు. ఆయనతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిస్థితులపై వారి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

ఒంగోలు, కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న విఒఎలు

## హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి

విఒఎల ధర్నా

8లో ▲

మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

## జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించండి
### ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పథకాలను సమర్థంగా అమలు చేయడం ద్వారా జిల్లాను మరింత అభివద్ధి పథంలో నడిపించాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సూచించారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో జిల్లా అభివద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ 'దిశ' సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దినేష్ కుమార్, జడ్‌పి చైర్‌పర్సరన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నగర మేయర్ గంగా సుజాత, ట్రైనీ కలెక్టర్ శ్రీశౌర్యమన్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పథకాల అమలులో పురోగతి, స్థానిక సమస్యలు పరిష్కారమవుతున్న తీరుపై సమీక్షించారు. తొలుత గత సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన అంశాలు. సమస్యలపై తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. అనంతరం ఎంపీ మాగుంట మాట్లాడుతూ రైల్వే, జాతీయ రహదారులు, బిఎస్‌ఎన్‌ఎల్ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. శింగరాయకొండ వద్ద జాతీయ రహదారిపై అత్యవసర సమయంలో విమానాల ల్యాండింగ్ కోసం నిర్మించిన ఎయిర్ స్ట్రిప్‌లో పాలను సరిచేసి త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవేస్ అధికారులకు సూచించారు. రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ఆర్‌యువి, ఆర్‌ఒబిల నిర్మాణానికి స్థానిక పరిస్థితిని పరిశీలించి, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. గ్రామాలలో అవసరమైన చోట తాగునీటి సరఫరాకు వినియోగించుకునేలా సుమారు ఐదు వేల లీటర్ల సామర్థ్యం ఉన్న ట్యాంకులను తాను సమకూర్చుతానని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వీటివి సమర్థంగా వినియోగించుకునేలా దృష్టి సారించాలని సూచించారు. కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అధికార -వ్యవస్థను క్షేత్రస్థాయికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళ్లిందన్నారు. ఇదే స్ఫూర్తితో జడ్‌పిటిసిలు, ఎంపిపి లను సమావేశానికి ఆహ్వానించామన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బెంగళూరు- కడప - విజయవాడ. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణానికి దాదాపుగా భూసేకరణ ప్రక్రియ పూర్తి అయిందని, నిర్వాసితుల బ్యాంకు ఖాతాలలో నష్టపరిహారం కూడా జమ అయినట్లు చెప్పారు. వివిధ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు ఈ నెలాఖరులోగా చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ గ్రామీణ రోడ్లు, పారిశుధ్యం, తాగునీటి అవసరాలు తీర్చడానికి జడ్‌పి నిధులను ఖర్చు చేస్తున్నామన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధులను కూడా ఈ అవసరాలకు ప్రాధాన్యత కల్పించి కేటాయించాలని మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కోరారు. జిల్లాలో కరువు మండలాలు ఎక్కువగానూ, నుంచి నీటి వనరులు తక్కువగానూ ఉన్నందున సిపిడబ్ల్యు. పథకాలకు జడ్‌పి విధులను గరిష్ట స్థాయిలో ఖర్చు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక విధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఆమె విజ్ఞప్తి చేశారు. ఒంగోలు మేయర్ గంగాడసుజాత మాట్లాడుతూ ఒంగోలు నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన చోట కల్వర్టులు, డ్రైనేజీల నిర్మాణ, విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి, ఎంపిపిలు, జడ్‌పి సిఇఒ జాలిరెడ్డి, డ్వామా పీడీ శీనారెడ్డి, సిపిఒ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, బిఎస్‌ఎన్‌ఎల్, రైల్వే, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించండి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టాని రక్షించాలని కోరుతూ బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టం అనేక పోరాటాలు,త్యాగాలు పలితంగా సాధించుకున్నట్లు తెలిపారు. 2004లో పార్లమెంట్‌లో 62 వామపక్ష పార్లమెంట్ సభ్యులు మద్దతు తీసుకున్న అప్పటి యుపిఎ ప్రభుత్వంపై వ్యవసాయకార్మికులకు పని గ్యారంటీ చట్టం ఉండాలని ఒత్తిడి కారణంగా 2005- 2006 లో ఉపాధి హామీ చట్టం వచ్చినట్లు తెలిపారు. నాడు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. వంద రోజులు పని, రూ.100 కూలీతో ప్రారంభమైన ఈచట్టం నేడు దేశ అర్థిక వ్యవస్థలో పెనుమార్పులు సాధించినట్లు చెప్పారు. అలాంటి చట్టాన్ని మరింతగా విస్తరించాల్సింది పోయి దాని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పడటం దారుణం అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని మరింతగా విస్తరించాలన్నారు.ఏడాదికి 200 రోజుల పని దినాలు రూ.600 కూలి ఇవ్వాలన్నారు. కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల 60 వేల కోట్లు కేటాయిస్తే మంద గమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని మేధావులు చెప్తున్నారని తెలిపారు. ఇలాంటి విషయాలు.పాలకవర్గాలకు చెవి కెక్కడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీకి క్రమంగా నిధులు తగ్గిస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు పూనుకుంటున్నదని విమర్శంచారు. అందులో భాగంగా ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తున్నట్లు తెలిపారు. మోడీ తిరిగి అధికారంలోకి వస్తే ఇలాంటి చట్టాలు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందన్నారు.వ్యవసాయరంగంలో పని దినాలు క్రమంగా కుదిరించబడుతున్నాయని తెలిపారు. యాంత్రీకరణ పెరిగినట్లు తెలిపారు. ప్రకతిలో వస్తున్న మార్పుల కారణంగా పనులు లేక గ్రామీణ పేదలు పట్టణాలకు పెద్ద సంఖ్యలో వలసలు పోతున్నట్లు తెలిపారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ పాటికే పట్టణాల్లో ఉపాధి హామీ పథకం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి. సుబ్బారావు, ఎం.సుబ్రహ్మణ్యం, టి. ప్రభుదాసు, దారా సుబ్బారావు, గుంజి ఆంజనేయులు, సింగయ్య తదితరులు పాల్గొన్నారు. **మద్దిపాడు :** ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు తెలిపారు. వ్యవసాయ కార్మి కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని బసవన్నపాలెం, గాజులపాలెం గ్రామాల్లో కూలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. రోజు వారీ వేతనం రూ.600 కూలి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న, ద్వారక, మరియమ్మ, వర్మ, అమూల్య, అంజలి తదితరులు పాల్గొన్నారు. **పిసిపల్లి :** ఎస్‌సి,ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను దళితులకే ఖర్చు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బడుగు జనార్ధన్‌రావు కోరారు. ఎస్‌సి,ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు దళితులకే ఖర్చు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం బుధవారం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రావు మాట్లాడుతూ ఉపాధి పథకంలో కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి,ఎస్‌టిలపై దాడులు, హత్యలు, అత్యాచారాల కేసులను విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలన్నారు. కోనేరు రంగారావు సిఫారస్సులను అమలు చేయాలన్నారు. అసైన్డ్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలన్నారు. ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి సంఘాలకు కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ డి.రమణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉన్నం చెన్నయ్య, సత్తెనపల్లి గురుమూర్తి, సత్తెనపల్లి శీను, బడుగు మాలకొండయ్య, గుడిమెట్ల నారాయణ, సొంతంగాని కేశవులు, గుడిమెట్ల మనోజ్ పాల్గొన్నారు. **సిఎస్.పురం:** ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గుర్రం లక్ష్మయ్య ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందామని కోరుతూ సచివాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి రెండు లక్షల కోట్లు కేటాయించాలన్నారు. అడిగిన ప్రతివారికి జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, మోహన్, కష్ణారెడ్డి, తిరుపతమ్మ ప్రజా సంఘా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో నిరసన తెలుపుతున్న నాయకులు




పిసిపల్లిలో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

## పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-హనుమంతునిపాడు**

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని గాయం వారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని బుధవారం ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఎంపిపి గాయం సావిత్రి, మాజీ ఎంపిపి గాయం బలరాం రెడ్డి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి కొదమల్ల బెంజిమెన్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ మద్ది తిరపతయ్య, ఆది నారాయణ, సర్పంచి గాయం రామ కష్ణారెడ్డి, వైసిపి మహిళా అధ్యక్షు రాలు కస్తాల బేబీ పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## కరెంటు కోతలపై కర్షకుల కన్నెర్ర

(మొదటిపేజీ తరువాయి)

సబ్ స్టేషన్‌లో సాంకేతిక పరికరం దెబ్బతిందన్నారు. దాని కోసం రూ.80 లక్షలకు పైగా వెచ్చించాల్సి ఉందన్నారు. నివేదిక పంపామని, వారం రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. ఆ తరువాత వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా కొనసాగుతుందని చెప్పారు. రైతులు మాత్రం ఇచ్చే కొద్దిపాటి సమయంలో కోతల్లేకుండా వ్యవసాయానికి సరఫరా చేయాలని సూచించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఆందోళన చేసిన వారిలో రైతన్నలు వేల్పుల కాశిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెన్నా అల్లూరిరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, రామిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, కొండారెడ్డి, నారాయణరెడ్డి, ఆదినారాయణ, లక్ష్మిరెడ్డి, వెంకట నారాయణరెడ్డి, వెంకటరాజు, విశ్వేశ్వరరెడ్డి ఉన్నారు

**IDENTITY DECLARATION**

I, Nandiraju Naga Venkata Sri Krishna Chaitanya, son of NLG KRISHNA, resident of H.No.2/98, Jampani (Post) Tenali (Teh) Guntur (Dist.) Andhra Pradesh hereby state that Nandiraju Naga Venkata Sri Krishna Chaitanya, NNV SRIKRISHNA C, NNVSK CHAITANYA are the same person having one and single identity.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST. JUDGE::GUNTUR**
**M.V.O.P.NO: 314 / 2015**

Between:
Dasari China Kotaiah and Others ... Petitioners
And
Rayapudi Venkateswarlu & Others ... Respondents

**To,**
**R-6:** B.Venkateswarlu,S/o.Rosaiah, R/o. Door No:43-11-14, New Railway Colony, Visakhapatnam, Visakhapatnam Dist., ( Driver of the Bolero Car)
**R-7:** M.Venkata Subbulu,W/o.Anjaiah, R/o.Thammluru Village, Mundlamuru Mandal, Prakasam Dist.

పై నెంబరు O.P.ని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 6 & 7 వ రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:20-10-2023 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

( శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:20-10-2023

**కటకంశెట్టి శివప్రసాద్,**
**పిటీషనర్లు తరపు అడ్వకేట్, గుంటూరు.**

**IN THE COURT OF THE MVACT CUM XI ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT:HYDERABAD**

**O.P.No.: 593 of 2023**

**Between:**
**P. Lakshmi and Others ...Petitioner**
**A N D**
**A P S R T C and others ...Respondents**

**To,**
**1. Shaik Subhan S/O. Bhikari Aged Major, Occ: Driver, R/O.2-17-2, Brahmam Gari Veedhi, Yerragondapalem, Prakasam Dist-523327.**

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the death of by name Parige Pedda Subbarayudu in a motor vehicle accident which occurred on 24-01-2023 under the limits of P.S.Tadivaripalli.I

The above case is posted to **10-11-2023 at 10-30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

**(BY ORDER OF THE COURT)**
**K. ANAND REDDY**
**D. VENKATA RAMANA**
**Counsels for the petitioner**
**Offace:Flat No.212, Jamuna Towers, Opp.Yashoda Hospital, Malakpet, Hyderabad-500036.**
**Cell : 9848052455, 9848051707**

# ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం జగనన్న లక్ష్యం

**ప్రజాశక్తి-తర్లుపాడు**

తర్లుపాడు మండలంలోని సీతానాగులవరం గ్రామ పంచాయతీలోని సచివాలయం ఆవరణలో సర్పంచ్ తాటికొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వద్ధులకు, గర్భిణీలకు, పిల్లలకు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితమన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరారు. అనంతరం పరీక్షలు నిర్వహించిన వైద్యులను డాక్టర్ సింధూజ, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ హరీష్, డాక్టర్ సంగీత, డాక్టర్ ఉమామహేశ్వరీలను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు పూలమాలతో

తర్లుపాడు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, ఎంపీడీఓ నరసింహులు, ఏపిఎం పిచ్చయ్య, మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్దమస్తాన్, ఎంపిటిసి రేగుల అంకమ్మ, వైసిపి నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి, ఎక్కంటి రామిరెడ్డి, దర్శాసుల మీరయ్య, వైస్-సర్పంచ్ పెద్దసత్యనారాయణరెడ్డి, అంగన్‌వాడి సూపర్ వైజర్ కృష్ణవేణి, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**యర్రగొండపాలెం :** మండలంలోని నర్సాయిపాలెం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్‌గా వచ్చే వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు చేశారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆంగన్‌వాడీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పుల్లలచెరువు :** మండలంలోని మల్లాపాలెం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిఎల్‌డివో సాయికుమార్, ఎంపిడివో మరియదాసు, తహశీల్దార్ దాస్, ఈవోఆర్డి శరత్ కుమార్, అంగన్‌వాడి సూపర్ వైజర్ శివలక్ష్మి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం

**ప్రజాశక్తి-కొమరోలు**

మండలంలో గతవారం నుంచి రాత్రి పగలు విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు ఉక్క పోతకు గురవుతూ సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన విద్యుత్ చార్జీల కడుతున్నా గత కొద్ది రోజులుగా ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతూ ఉండడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పగటిపూట సమయం సందర్భం లేకుండా విద్యుత్ తీసివేయటం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఉక్క పోతకు ఇంట్లో ఉండలేక బయటకు వెళ్ళే దోమలతో ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం విద్యుత్ బిల్లులు దాదాపు నాలుగు సార్లు పెంచినా పెంచిన బిల్లులు కడుతున్నా ప్రజలకు విద్యుత్ సరఫరా ఇవ్వక పోవడంతో ఆగ్రహం చెందుతున్నారు.

## ప్రజా బ్యాలెట్‌ను విజయవంతం చేయండి

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

స్థానిక సిపిఐ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో జరిగే ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం యర్రగొండపాలెంలోని సిపిఐ కార్యాలయంలో కరెంట్ బిల్లులతో జనానికి షాక్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీల భారం మోపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతున్నారన్నారు. సర్దుబాటు చార్జీల విధానం రద్దు చేయాలన్నారు. సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6 వేల కోట్లు రూపాయలు భారం వేశారని మండిపడ్డారు. గత నాలుగేళ్లలో 25 వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిన భారం మోపారన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, కెవి కృష్ణ గౌడ్, బాలాల రామయ్య, వెంకటేశ్వర్లు, నక్కా తిరుపతయ్య, ఆవుల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాడరేవులో యువకుడు హత్య

- పథకం ప్రకారమే హత్య
- వివాహేతర సంబంధమే కారణం

**ప్రజాశక్తి-చీరాల**

వివాహేతర సంబంధం ఆ యువకుడిని మతికి కారణం అయ్యింది.తన భార్య తో అక్రమ సంబంధం పెట్టుకున్న ఆ యువకుడుని ఎలాగైనా హత మార్చాలని అనుకోని కుటుంబ్యులతో కలసి పదకం వేశాడు.అనుకున్న విధంగానే మాట్లాడాలి ఇంటికి ఒకసారి రమ్మని మాటల్లో పెట్టి ఒక్కసారిగా దాడి చేసి హత్య చేశారు. ఈ ఘటన చీరాల మండలం వాడరేవు గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ విషయం పై రూరల్ సిఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మోసా సూరిబాబు(32) మత్స్యకారుడు.చేపల వేటకు వెళ్ళి జీవనం సాగిస్తాడు. తల్లిదండ్రులు ఇద్దరు లేకపోవడంతో అక్క వద్ద ఉంటున్నాడు. ఇతనికి గ్రామంలోని మరో వివాహితతో సంబంధం ఉంది. అయితే ఇది మనసులో ఉంచుకుని ఆమె భర్త, అతని కుటుంబ సభ్యులు మాట్లాడాలని రాత్రి సమయంలో ఇంటికి పిలిపించి రాడ్లు, కర్రలతో దాడిచేశారు. దీంతో అతను అపస్మారక

కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరిస్తున్న సిఐ మల్లిఖార్జునరావు

స్థితిలోకి చేరడంతో బాధితుడి కుటుంబ సభ్యులు చీరాల ఏరియా హాస్పిటలు తరలించారు.అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే సూరిబాబు మతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అలాగే మతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణ బోధకునిగా జగన్నాథ్

**ప్రజాశక్తి-మార్కాపురం**

మార్కాపురం పట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత 'తంగిరాల నాగ జగన్నాథ్'కు ప్రభుత్వం నుంచి అరుదైన గౌరవం దక్కింది. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది... ఉద్యోగ విరమణ చేసిన వారి సేవలను వినియోగించుకునేందుకు శ్రీకారం చుట్టింది. అందులో మార్కాపురం పట్టణానికి చెందిన తంగిరాల నాగ జగన్నాథ్ (టిఎన్ జగన్నాథ్) ఉన్నారు. ఈ మేరకు రాష్ట్ర

సమగ్ర శిక్షణ కార్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు బుధవారం వెలువడ్డాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ... అనే అంశంపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేయనున్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగే వివిధ విద్యా సమీక్ష సమావేశాలకు సైతం హాజరై తమ విలువైన సలహాలు, సూచనలు అందజేయాల్సి ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు బోధించేందుకు రాష్ట్ర సమగ్ర శిక్షణ ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాస్ నుంచి అధికారికంగా ఉత్తర్వులు రావడం ఆనందంగా ఉందని జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత తంగిరాల నాగ జగన్నాథ్ తెలిపారు.

# శ్రీ గౌతమి విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

వెలువడిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిగ్రీ ద్వితీయ సంవత్సరం 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో యర్రగొండపాలెంలోని శ్రీ గౌతమి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 2వ బిఎస్సీ కంప్యూటర్ నందు 900 మార్కులకు గాను 827 మార్కులతో శగగా శ్రీలత టౌన్ ఫస్ట్ సాధించడంతో పాటు 803 మార్కులతో కొమ్ము అశ్విత ద్వితీయ స్థానం, 792 మార్కులతో ఆళ్ల ఆవులక్క తతీయ స్థానం సాధించారు. అలాగే 2వ బిఎస్సీ అగ్రికల్చర్ నందు 1000 మార్కులకు గాను 875 మార్కులతో షేక్ రిజ్వానా టౌన్ ఫస్ట్ సాధించడంతో పాటు 873 మార్కులతో చిట్టేటి నందిని ద్వితీయ స్థానం, 866 మార్కులతో కొమ్ము నవీన తతీయ స్థానం సాధించారు. 2వ బికాం కంప్యూటర్ నందు 800 మార్కులకు గాను 668 మార్కులతో ఆవుల సంపూర్ణ మొదటి స్థానం, 666 మార్కులతో కటారు శిరీష ద్వితీయ స్థానం, 662 మార్కులతో చిట్యాల నందీశ్వరి తతీయ స్థానం సాధించారు. 2వ బిఏ నందు 700 మార్కులకు గాను 548 మార్కులతో తంగిరాల హర్షిత మొదటి స్థానం, 541 మార్కులతో దార వెంకట అంజలి ద్వితీయ స్థానం, 507 మార్కులతో కుర్ర అంజిబాబు తతీయ స్థానం సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ఛైర్మన్ కనుమర్ల గుండారెడ్డి, ప్రిన్సిపాల్ సవలం రవిబాబు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విద్యార్థి తిరుపతిరెడ్డి

## విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

విద్యుత్ షాక్‌కుగురై విద్యార్థి మతి చెందిన సంఘటన మండలంలోని మర్రిపాలెం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... కొనకనమిట్ల మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన సింగారెడ్డి తిరుపతిరెడ్డి(13) ఇంట్లో నీళ్ల పెట్టేందుకు మోటార్ వేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మతి చెందాడని బంధువులు తెలిపారు. తిరుపతిరెడ్డి స్థానిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. తిరుపతిరెడ్డి మతికి సంతాపంగా పాఠశాలకు సెలవు ప్రకటించారు. తిరుపతిరెడ్డి మతి చెందటంతో తల్లిదండ్రులు లక్ష్మిరెడ్డి, సంపూర్ణలు కన్నీరు మున్నీరయ్యారు. వారి రోధనలు చూపరులను కంటతడి పెట్టించింది.

మొర్రి పిచ్చయ్య వరించిన అవార్డు

## మొర్రి పిచ్చయ్యకు మహాత్మా గాంధీ సేవా రత్న అవార్డు

**ప్రజాశక్తి-గిద్దలూరు**

పట్టణానికి చెందిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్‌ను 154.వ గాంధీ జయంతి సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాత్మా గాంధీ సేవారత్న అవార్డు 2023 వరించింది. డాక్టర్ మొర్రి పిచ్చయ్య గత 20 సంవత్సరాల నుంచి యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటి స్వచ్ఛంద సంస్థ ద్వారా తన వేతనంలో 20 శాతం డబ్బులను విద్యాభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తూ విస్తృతమైన సేవలు చేస్తున్నారు. వీటితోపాటు మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరిస్తూ సమాజంలో శాంతి, అహింస స్థాపనకు అంకిత భావంతో నిరంతరం కృషి చేస్తున్నారు. వీరి సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేసామని అంతర్జాతీయ గుర్తింపు పొందిన మనం ఫౌండేషన్ అధ్యక్షులు లాయర్ కే.చక్రవర్తి తెలియజేశారు. డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ తాను ఈ అవార్డుకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని, అవార్డును ప్రధానం చేసిన మనం ఫౌండేషన్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని నలుమూలల నుంచి పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు , ఉద్యోగులు ,ప్రజా సంఘాలు, ఉపాధ్యాయులు, డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు అభినందనలు తెలియజేశారు.

## రూ.10వేలు ఆర్థికసాయం

**ప్రజాశక్తి-రాచర్ల**

మండలంలోని అక్కపల్లె గ్రామ జన సైనికుడు తలపాటి ప్రతాప్ కుమార్తె చిన్నారి ప్రవల్లిక వినికిడి లోపంతో గుంటూరు ప్రైవేటు హాస్పిటల్ సంప్రదించారు. ఆపరేషన్‌కు రూ.1.50లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. పెయింటింగ్ పని చేసుకుంటు జీవనం సాగిస్తున్న ప్రతాప్ తన చిన్నారి కుమార్తె ఆపరేషన్ గురించి తెలుసుకున్న ఆర్టీసి కండక్టర్, సామాజిక కార్యకర్త ఉలాపు శంకర్ నాయుడు తన వంతుగా ఆ కుటుంబానికి రూ.10వేలు నగదు సాయం అందించారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ కుటుంబానికి సాయం అందించాలని శంకర్‌నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండలం జనసేన నాయకులు అలి శెట్టి వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, తిరుమలశెట్టి వెంకట్రావు, ఏసేపోగు చిన్న, లంక జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా వామపక్షాల ధర్నా

## విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలి

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి సిఎం జగన్ నేడు విద్యుత్ చార్జీలు పెంచి పేద, మధ్యతరగతి వర్గాలపై పెను భారాన్ని మోపారని, పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక రథం సెంటర్లో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ నాయకులు మురుగుడు సత్యనారాయణ, గుట్టుము కృల బాలాజీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే పలుమార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి పేద ప్రజలను దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. మోటార్లకు విద్యుత్ మీటర్లు, స్మార్ట్ మీటర్ల పేరుతో అదానికి రూ.వేలకోట్ల ప్రయోజనం కలిగే విధంగా తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకించారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు, దీపాల సత్యనారాయణ, శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు పి నాగాంజనేయులు, వెంకటేశ్వర్లరావు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్ర యూనిట్లను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

## ఫిష్ ఆంధ్రా యూనిట్ పరిశీలన

**ప్రజాశక్తి - వేటపాలెం**

మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయితీ కుందేరు వద్ద ఉన్న పుష్‌ఆంధ్ర యూనిట్‌ను కేంద్ర బృందం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐఐపిఎ టి ఆరాధనశర్మ మాట్లాడుతూ ఒకే జిల్లా, ఒకే ప్రొడక్ట్ 2023 అవార్డ్లో భాగంగా అవార్డు నామినేషన్ తనిఖీలో వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించామని అన్నారు. జిల్లాలో మత్స్య పరిశ్రమలు, విస్తృతన సాంకేతిక ఆక్వాసాగులో మెలుకవలు, ఫిష్ ఆంధ్రా చేపల అమ్మక కేంద్రాలను క్షేత్ర స్థాయిలో సందర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరు పి రంజిత్ బాషా, జాయింట్ కలెక్టరు శ్రీధర్ చమకూరి, జిల్లా మత్స్యశాఖ అధికారి పి సురేష్, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ సిఈఒ వివిక్ నాయక్, చేనేత, జౌళిశాఖ ఎడి వనజ, పరిశ్రమ అధికారి మదన్‌మోహన్‌శెట్టి, యూనిట్ లబ్ధిదారుడు కటారి శ్రీనివాసరావు, క్షేత్ర స్థాయి మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికాదినోత్సవంలో ఎంపిడిఒ స్వరూపరాణి

## బాలికల అభ్యున్నతికి కృషి

**ప్రజాశక్తి - చిన్నగంజాం**

బాలికల అభ్యున్నతికి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తుందని ఎంపిడిఒ కె స్వరూపారాణి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండలంలోని పెద్దగంజాం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుచున్న బాలికలకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. మంచి వాతావరణంలో బాలికలు ఆరోగ్యంగా ఎదగడానికి, ఆడ పిల్లల రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. బాల్య వివాహాల నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. పురుషుల కంటే మహిళలు ఏమాత్రం తక్కువ కాదనే విషయాన్ని గుర్తించి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. మీ హక్కులు, బాధ్యతలు తెలుసుకొని ఆలోచన పరిమితులను పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డి వివిఎస్‌కెవి మూర్తి, పెద్దగంజాం సర్పంచ్ నక్కల కృష్ణ, కార్యదర్శి భారతి పాల్గొన్నారు.

# పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

జగనన్న సురక్ష మందుల కిట్లు అందిస్తున్న మంత్రి నాగార్జున

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజల పాలిట వరమని మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలు వైద్యశాలలకు వెళ్లి చికిత్సలు పొందలేని స్థితిలో ఉన్నారని అన్నారు. అలాంటి వారికి కూడా వైద్యం అందించాలనే లక్ష్యంతో సిఎం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. మండలంలోని సూరేపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభకు సూర్యాపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. శిబిరాన్ని సర్పంచి మర్రె విజయలక్ష్మి ప్రారంభించారు. డాక్టర్ సిహెచ్ రామలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు స్పెషలిస్టు డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి డివి లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయ్ భాస్కర్, ఎంపిటిసి రావు రాజేశ్వరి, వైసిపి మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, నాయకులు మోర్ల సత్యనారాయణ, వడమట శ్రీనివాసరావు, బాలాజీ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కిట్లను చూపుతున్న జెడ్‌పిటిసి సుబ్బయ్య

**నిజాంపట్నం :** పేదలకు మెరుగైన వైద్యం అందించడమే సిఎం వైఎస్ జగన్ లక్ష్యమని జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని పల్లపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఆరోగ్య భరోసా ఇచ్చేందుకే కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. ఆరోగ్య సురక్ష అమలు మరో సువర్ణాధ్యాయమని చెప్పారు. వైద్యం కోసం అప్పులు చేయ కూడదనే ఉద్దేశంతో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమల్లోకి తెచ్చారని అన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేశారని అన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది శిబిరాల్లో పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన చికిత్స అందించేందుకు పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాజర్ ఖాన్, సర్పంచ్ గంగుల వెంకటరత్నప్రసాద్, ఎఎంసి చైర్మన్ పందరబోయిన బసవపున్నరావు, పంచాయతీ కార్యదర్శి రుక్మిణి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సభలో మాట్లాడుతున్న కరణం వెంకటేష్

**వేటపాలెం :** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీసుకువచ్చినట్లు వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. మండలంలోని రామన్నపేట 2వ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకునే సదవకాశమని అన్నారు. పెద్ద అనారోగ్య సమస్యలు ఉంటే ఆరోగ్యశ్రీ కింద వైద్యం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో నిర్వహించిన పౌష్టికాహార శిబిరాన్ని సందర్శించారు. అంగనవాడి కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను చూసి ప్రశంసించారు. జగనన్న కంటి వెలుగు కింద వృద్ధులకు కళ్లజోళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చింతల రుతమ్మ, ఎపిఎం పోదాటి శ్రీనివాసరావు, ఎంపిడిఒ సూపరింటెంట్ ఎంపిఎస్ శర్మ, డాక్టర్ బాబురావు, బాలరాజు, ఆర్బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, నాయకులు అందే కృష్ణ, ఆవుల అశోక్, రాఘవ, లైలా, శ్రీధర్, దంతం వెంకట సుబ్బారావు, బొడ్డు సుబ్బారావు, గౌరాబత్తిని రవిబాబు, సర్పంచ్ కందేటి రమణ పాల్గొన్నారు.

సురక్ష వైద్యశిబిరాన్ని పర్యవేక్షిస్తున్న ఎంపిడిఒ స్వరూపరాణి

**చిన్నగంజాం :** పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరం లాంటిదని ఎంపిడిఒ కె స్వరూపరాణి అన్నారు. మండలంలోని పెద్దగంజాం సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని బుధవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తుందని అన్నారు. రూపాయి ఖర్చు లేకుండా వైద్య పరీక్షలు చేయించుకొని ఉచిత మందులు పొంది ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఈఓఆర్డి ఎన్‌విజి కె మూర్తి, పంచాయితీ కార్యదర్శి ఎం భారతి, సర్పంచి నక్కల కృష్ణ, ఎంపిటిసి తిరుపతిరావు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష వైద్యశిబిరంలో సేవలందించిన డాక్టర్లు

**పర్చూరు :** మండలంలోని నాగులపాలెం సచివాలయంలో జగనన్న సురక్ష వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. చెరుకూరు పిహెచ్‌సి డాక్టర్ మైత్రేయి, డాక్టర్ గౌతమ్, ఎన్నారై వైద్యులు తటుసుం, ఎల్‌వి ఐ హాస్పిటల్ డాక్టర్ నాగరాజు 511మందికి వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో ఎంపిడిఒ వి ప్రద్యుమ్నకుమార్, ఎంఇఒ వెంకట్రామయ్య, సర్పంచ్ దాసి సుధారాణి, మాజీ జడ్పీటీసీ సభ్యులు కొల్లా సుభాష్‌బాబు, ఎంపిటిసి సరోజిని, కార్యదర్శి ఖాన్ పాల్గొన్నారు.

బిపి పరీక్ష చేయించుకుంటున్న పిఎసిఎస్ చైర్మన్ కేశవులు

**చీరాల :** ఆరోగ్యకరమైన సమసమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వైసీపీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈపురిపాలెం సచివాలయంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన పరిశీలించారు. పేదలకు రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద జబ్బులు ఉంటే అలాంటి వారిని పెద్ద ఆసుపత్రులకు తరలించి ప్రభుత్వమే ఉచిత వైద్యం అందిస్తుందని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగానే ఆపరేషన్లు చేస్తామన్నారు. ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండాలని అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె నేతాజీ, మెడికల్ ఆఫీసర్ సిహెచ్ శ్రీదేవి, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, ఆర్బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు, జెసిఎస్ ఇంచార్జ్ బుర్ల సాంబశివరావు, మాజీ వైస్ ఎంపిపి నాదెండ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

### గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి చీరాల ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు

**ప్రజాశక్తి - వేటపాలెం**

ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. మండలంలోని పందులపల్లి సచివాలయం పరిధిలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన దానికంటే ఎక్కువగా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ ఫలాలు అందించారని చెప్పారు. ఇంటింటికి సంక్షేమ క్యాలెండర్ కరపత్రాలను అందించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలను పేరుపేరునా పలకరిస్తూ గడప గడపకు తిరిగారు. అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అధికారులతో చర్చించి వెంటనే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వేటపాలెం వైసిపి అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, వేటపాలెం ఆర్‌బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, చీరాల ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, రొండా భరత్, ఆవుల అశోక్, రాఘవ, పృథ్వీ చంద్ర మోహన్, చెరుకూరి బల్సాయుడు, పిట్టు హనుమంతురెడ్డి, గుత్తి మలయ్య, సజ్జ చంద్రశేఖర్, లేళ్ల శ్రీధర్, కట్టా జార్జ్ స్యామేల్, కర్ణ లక్ష్మారావు, పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, దంతం మంతు, అందే కృష్ణ, కంచి సాంబిరెడ్డి, యారాసు శ్యామ్, సంగు రామిరెడ్డి, మదుల్లూరి సీత మహాలక్ష్మి, వేటగిరి సంజీవరావు, కట్టా గంగయ్య, కజ్జి, కేబుల్ కృష్ణ, పులి హరికృష్ణ, బందారు జ్వాల, వాసిమల్ల బ్రదర్స్, ఎపిఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గడప గడపకు కార్యక్రమంలో వైసిపి ఇన్‌ఛార్జి వెంకటేష్

ప్రజాశక్తి
5
గురువారం 12 అక్టోబర్ 2023

మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

## ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయం

### జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

**ప్రజాశక్తి-దర్శి**

విద్యార్థులను జ్ఞానవంతులుగా చేయడం ఉపాధ్యాయుల కృషి అని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనివని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యక్రమంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ అవార్డు పొందిన వెంకటరెడ్డితో పాటు పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షులు మీనగ శ్రీను అధ్యక్షత వహించారు. స్కూళ్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, ఎంపీడీఓ కుసుమకుమారి, ఎంఈఓ-2 రమాదేవి, షేక్ కార్పొరేషన్ డైరక్టర్ ఎస్‌ఎం భాష, దర్శి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గంగాధర్‌తో పాటు ఉద్యోగోన్నతి పొందిన ఖాదర్‌మస్తాన్, నాగేశ్వరావు, రామారావు, రాజశేఖర్, తిరుపాలు రెడ్డి, ప్రకాశరావు, పెంచలయ్య, సుధాకర్, రామారావు, శ్రీనివాసరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రాగస్రవంతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

## 16న ఈవీఎంల పరిశీలన

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

ఈవీఎంలు, వీవీ పాడ్స్ యంత్రాల మొదటి దశ పరిశీలన ప్రక్రియ ఈ నెల 16వ తేదీన నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు వేగంగా సాగుతుందని కలెక్టర్ చెప్పారు. రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి కార్యక్రమం రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలోనే కొనసాగుతుందన్నారు. పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందిస్తున్నామని వివరించారు. బాపట్ల జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓట్ల చేర్పులు, మార్పులపై వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తున్నామని వివరించారు. నూతనంగా ఓటు హక్కు పొందడానికి వచ్చిన దరఖాస్తులను అత్యంత వేగంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈవీఎం గోదాములో పరిశీలన ప్రక్రియ సాగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరుకావాలని సూచించారు. సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మల్లికార్జున్‌రావు, కష్ణకాంత్, షఫీ, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా రవీంద్ర

**ప్రజాశక్తి-మార్కాపురం**

రవీంద్ర

మార్కాపురం పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా డి.రవీంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ కార్యాలయం నుండి బుధవారం అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఇక్కడకి బదిలీపై రానున్నారు. ఈయన గతంలో మార్కాపురం పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలను నిర్వర్తించి పట్టణ ప్రజల ప్రశంసలు పొందారు. త్వరలో ఈయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన బి.ఎస్ గిరికుమార్ అమరావతిలోని మున్సిపల్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

# త్వరలో 25 వేల మందికి ఇళ్లపట్టాలు

**- పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట**

**-ఒంగోలు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే బాలినేని వెల్లడి**

**ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్**

ఒంగోలు నగరంలో త్వరలో 25 వేల మంది ఇళ్లులేని పేదలకు ఇళ్లపట్టాలు ఇస్తామని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలోని 37, 38, 39 డివిజన్లకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ క్యాంపు బుధవారం స్థానిక పీర్లమాన్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా మాట్లాడారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందనాన్రు. పేదల ఆరోగ్యం కోసం అప్పట్లో వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చి, పైసా ఖర్చు లేకుండా పెద్దాసుపత్రులలో పెద్దపెద్ద జబ్బులను నయం చేయించారని గుర్తు చేశారు. ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి రూ.వెయ్యి ఖర్చు దాటిన ఏ జబ్బునైనా ఆరోగ్యశ్రీ

మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

పథకంలో చేర్చి ప్రజలకు తోడుగా నిలుస్తున్నారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవలను ప్రతి ఇంటికీ చేర్చుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని చెప్పారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిఎంఅండ్ హెచ్ఓ రాజ్యలక్ష్మీ, కమిషనర్ వెంకటేశ్వరరావు, పీర్లమాన్యం ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వరుణ్‌తేజ, వైసిపి నాయకులు కటారి శంకర్, గోలి తిరుపతిరావు, గంటా రామానాయుడు, పలువురు కార్పొరేటర్లు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

# ఓబులాపురంలో భూరీసర్వేపై గ్రామసభ

**ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్**

గిద్దలూరు మండలం, సంజీవరావుపేట గ్రామ సచివాలయ పరిధి, ఓబులాపురం గ్రామంలో గిద్దలూరు తహశీల్దార్ సీతారామయ్య ఆధ్వర్యంలో భూముల రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో రైతులను గ్రామ సభకు ఆహ్వానించారు. తహశీల్దార్ సీతారామయ్య భూముల రీసర్వే ప్రాధాన్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతుల భాగస్వామ్యంతో రీసర్వే జరపబడుతుందని, అందుకు రైతులు సహకరించాలని కోరారు. భూసర్వే రెండు దశలుగా నిర్వహింపబడుతుందన్నారు. మొదటి దశలో భూనిర్ధారణ జరుగుతుందని, రెండో దశలో భూ విస్తీర్ణం వివరాలు క్రమబద్ధీకరణ చేయబడుతుందని రైతులకు సూచించారు. భూసర్వే కార్యక్రమం అనంతరం ఆక్షేపణలు ఉన్నయెడల అధికారులకు తెలియజేయాలని, రైతులు, అధికారులు కలిసి కలిసికట్టుగా భూసర్వే కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. అందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్ డిటి వెంకటయ్య, సర్వేయర్ నాగేంద్ర, విఆర్ఓ లక్ష్మి పాల్గొన్నారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

## కొల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

**ప్రజాశక్తి-కొల్లూరు**

వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కొల్లూరు పోలీస్‌స్టేషన్‌లో తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. తరువాత వార్షిక తనిఖీల్లో భాగంగా ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి క్రైమ్‌లు జరుగుతున్నాయి.. పెండింగ్ ఫైళ్ల కేసులు ఎన్ని ఉన్నాయి.. కొల్లూరు పరిధిలో ఎక్కడెక్కడ ఎలాంటి ప్రాబ్లమ్స్ ఉన్నాయి.. ముద్దాయిలు హాజరవుతున్నారా.. స్టేషన్ సిబ్బంది పనితీరు ఎలా ఉంది.. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ గది, విశ్రాంతి గదులు, కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదిని, లాకప్ గదులను పరిశీలించారు స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని పోలీస్ అధికారులను సూచించారు. అనంతరం కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ సచివాలయ మహిళా పోలీసులు, పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల విచారణ వేగవంతంగా జరగడానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. అనంతరం ఎస్పీ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో రేపల్లె డిఎస్పీ మురళీకష్ణ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, సిసి హరికష్ణ, వేమూరు సీఐ వెంకటేశ్వరరావు, కొల్లూరు ఎస్సై రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# స.హ.చట్టం..సామాన్యుడి ఆయుధం.!

**- సమాచార హక్కు చట్టానికి 18 వసంతాలు**

**- 2005 అక్టోబర్ 12 నుంచి అమల్లోకి**

**- నేడు సమాచార హక్కు దినం**

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

సమాచార హక్కు చట్టం..ప్రజల చేతుల్లో బ్రహ్మాస్త్రం.. లెక్కలేనితనంతో వ్యవహరిస్తూ.. ప్రజలు కోరిన సమాచారం ఇవ్వకుండా మొండికేసే అధికారులకు.. సామాన్యులు పన్నుల రూపంలో కట్టిన సొమ్మును అప్పనంగా కాజేసే బడా బాబులకు.. వెన్నులో వణుకు పుట్టించిన చట్టం ఇది. ఈ చట్టం అమలులోకి వచ్చాక వేలాది మందికి మేలు జరగడంతో పాటు పాలనలో కొంత మేరకైనా పారదర్శకత వచ్చిందన్న అభిప్రాయం ఉంది. ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు చట్టం ప్రధాన ఉద్దేశం. ఈ చట్టం ప్రకారం గ్రామ కార్యాలయం నుంచి రాష్ట్రపతి భవనం వరకు ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా దరఖాస్తు చేసుకుని మనకు కావాల్సిన సమాచారం పొందవచ్చు. ఇంతటి మహత్తరమైన స.హ.చట్టం 2005 అక్టోబర్ 12వ తేదీ నుంచి అమలులోనికి వచ్చి గురువారం నాటికి 18 సంవత్సరాలు పూరైన సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం..

### అధికారుల సమాచారం తప్పనిసరి..

సమాచారం హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేరు వారి ఫోన్ నెంబర్లు ప్రజలకు కనిపించే విధంగా బోర్డులపై స్పష్టంగా రాసి ఉంచాలి.

### ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..

సమాచారం కావాల్సిన వారు సంబంధిత కార్యాలయాల్లో సమాచార అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. తెల్లకాగితంపై రాసి మాత్రమే దరఖాస్తు




చేసుకోవాలి. కోర్టు పరిశీలనలో ఉన్న సమాచారం, వ్యక్తిగత భద్రతకు భంగం కలిగించే సమాచారం ఇచ్చేందుకు నిరాకరించవచ్చు. అయితే అవి ప్రజాప్రయోజనాలకు సంబంధించినవైతే తప్పనిసరిగా ఇవ్వాలి.

### తెల్ల రేషన్‌కార్డు ఉంటే రుసుం ఉచితం..

తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి దరఖాస్తు రుసుము ఉచితం. గ్రామస్థాయి సంస్థల్లో అడిగే సమాచారానికి దరఖాస్తు రుసుము లేదు. మండల స్థాయిలో అయితే రూ.ఐదు, జిల్లా స్థాయిలో రూ.పది రుసుముగా స్టాంపులు చెల్లించాలి. అడిగిన సమాచారం ముద్రణ రూపంలో ఇవ్వడానికి అయ్యే ఖర్చును మాత్రమే దరఖాస్తుదారుని వద్ద నుంచి వసూలు చేస్తారు. దరఖాస్తుదారుడు అడిగిన సమాచారాన్ని బట్టి సమయం తీసుకుని నిర్ణీత సమయంలో సమాచారాన్ని అందజేస్తారు.

### చట్టం అమల్లో లోపాలున్నాయి

**తప్పెట్ల కోటేశ్వరరావు, కొత్తూరు**

దరఖాస్తు రుసుం నగదు రూపంలో కూడా చెల్లించడానికి స.హ.చట్టం అవకాశం కల్పిస్తున్నా దరఖాస్తు తిరస్కరణతో చట్టాన్ని చట్టుబండలు చేస్తున్నారు. అధికారులు తాము ఇవ్వదలచుకున్న సమాచారాన్నే ఇస్తున్నారు. స్పష్టంగా అడిగినా కోరిన సమాచారాన్ని ఇవ్వడం లేదు. దరఖాస్తు చేయడంలో లోపాలను, అస్పష్టతను అసరాగా తీసుకుని అధికారులు నెలల తరబడి తిప్పించుకుంటున్నారు.

### అవినీతికి పాతర వేయాలి

**పల్లెపోగు జాషువా, ఆర్ఎంపి, యర్రగొండపాలెం**

ఏ కార్యాలయానికి వెళ్లినా చేతులు తడపనిదే పనులు జరగడం లేదు. యువత ముందుకొచ్చి ప్రజా సమాచారాన్ని కోరి అలాంటి వారిని గుర్తించి అవినీతికి పాతర వేయాలి. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సంబంధిత అధికారులు సంక్షేమ ఫలాల గురించి సమాచారాన్ని అందుబాటులో ఉంచాలి.

### దరఖాస్తు స్వీకరించకపోతే నేరం

**మెడబలిమి అచ్యుతరావు, మాజీ ఎంపిటిసి, వైపాలెం**

సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తి దరఖాస్తును సంబంధిత అధికారి ఖచ్చితంగా స్వీకరించాలి. దరఖాస్తును స్వీకరించకపోయినా, నిర్ణీత సమయంలో సమాచారం ఇవ్వకపోయినా, దుర్బుద్ధితో నిరాకరించినా, తెలిసి తప్పు సమాచారం ఇచ్చానా, మరే విధంగానైనా ఆపినా, రోజుకు రూ. 250లు చొప్పున జరిమానా విధించాలని సెక్షన్ 20(1) చెబుతోంది.

### సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

**కోట డేవిడ్, దళిత నేత, యర్రగొండపాలెం**

ప్రభుత్వ పరంగా ఉండే ఏ సమాచారాన్ని అయిన అడిగి తెలుసుకునే హక్కు స.హ.చట్టం కల్పించింది. ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులు పరిశీలించి వాటి నకలు తీసుకునే అధికారం ప్రజలకు ఉంది. నిర్మాణ పనుల్లో నాణ్యతతను తనిఖీ చేసి, శాంపిల్స్ తీసుకునే అధికారం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది సామాన్యుల చేతిలో వజ్రాయుధం లాంటిది.

బాలికా సంరక్షణ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

## నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

**ప్రజాశక్తి - బాపట్ల**

బాలికలలో పటిష్టమైన నాయకత్వాన్ని పెంపొందించడంతోపాటు వారి శ్రేయస్సుకు అవసరమైన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ రంజిత్ భాషా అన్నారు. బాలికలను చదువులపట్ల ప్రోత్సహించాలని సూచించారు. బాలికల చదువులతోనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. తద్వరా రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని అన్నారు. బాలికలను గౌరవించాలని అన్నారు. బాలికలను గౌరవిండచం, సంరక్షించడమంటే తల్లిని గౌరవించినట్లేనని అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పరస్కరించుకొని కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కైలాష్ సత్యార్థి తనయుడు, సుప్రీంకోర్టు అడ్వకేట్, రచయిత, సోషల్ యాక్టివిస్ట్ భువన్ రిభు రచించిన రీసెర్చ్ బుక్ వెన్ చిల్డ్రన్ పుస్తకాన్ని కలెక్టరేట్‌లో ఆయన బుధవారం ఆవిష్కరించారు. సమాజంలో బాలికా హక్కులను పరిరక్షించేందుకు కృషిజరగాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్న చిల్డ్రన్స్ ఫౌండేషన్ కార్యక్రమాలను ఫౌండేషన్ ప్రతినిధులు వివరించారు. కార్యక్రమంలో సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కొమరభత్తిని రవి ప్రదీప్, న్యాయవాది, యాక్టివిస్ట్ కట్టా శ్రీనివాసరావు, రాష్ట్రస్థాయి మాస్టర్ రిసోర్స్ పర్సన్ డి ఇమ్మానుయేల్, టుడే టీవీ ప్రతినిధి ఎన్ విల్సన్, సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ కార్యకర్తలు ప్రభాకర్, నాగరాజు, నాగేంద్ర, కిషోర్ బాబు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టో కరపత్రం పంపిణీ చేస్తున్న లక్ష్మోజి

## 'భవిష్యత్‌కు గ్యారెంటీ'

**ప్రజాశక్తి - రేపల్లె**

తిరోగమనంలో ఉన్న రాష్ట్ర భవిష్యత్ పురోగమంలో పయనించాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ సర్పంచ్ వడ్డవారిపాలెం లక్ష్మోజి పేర్కొన్నారు. ఎమ్మెల్యే అనగానీ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని కైతేపల్లి, చెన్నుపల్లి వారిపాలెం, పిరాట్లంక గ్రామాలలో టిడిపి నాయకులు బాబుతో నేను, భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలు ప్రతి ఇంటికి తిరిగి పంపిణీ చేశారు. జగన్ ప్రభుత్వం కక్షపూరితంగానే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించిందని అన్నారు. జగన్ ఎన్ని దుర్మార్గపు చర్యలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. భవిష్యత్‌కు గ్యారెంటీ ఇచ్చేలా టీడీపీ మేనిఫెస్టోలో అనేక అంశాలు పొందుపరిచారని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు పొదుపు సంఘాలను ప్రారంభించిన ఘనత చంద్రబాబుదేనని వివరించారు. తాము అధికారానికి వస్తే ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఎంత మంది పిల్లలు అంటే అందరికీ తల్లిదీవెన అందజేస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కలిస్తామని అన్నారు. చంద్రబాబు సిఎం కాగానే పథకాల అమలు ద్వారా ప్రజల కష్టాలు తీరడంతోపాటు రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని సాగనంపి టీడీపీకి అధికారం కట్టబెట్టాలని కోరారు.

## 16న మండల సమావేశం

**ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్**

మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 16న ఎంపిపి బండారు అనూష అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ రాజ్యలక్ష్మి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ సమావేశం జరుగుతుందని తెలిపారు. మండలంలోని మండల పరిషత్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

# సాగునీటి కోసం రైతుల ఆందోళన

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

కృష్ణా పశ్చిమ డెల్టా తెనాలి పరిధిలో సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని, సాగునీరు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి ఆధ్వర్యంలో తెనాలి నీటిపారుదల శాఖ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ కార్యాలయ పరిధిలో తెనాలి, రేపల్లె, బాపట్ల డివిజన్లో సుమారు 5.70లక్షల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా ఇప్పటికీ మన ప్రాంతాల్లో నీరు లేక వరి నాట్లు కూడా వేయలేని దుస్థితి నెలకొందని అన్నారు. నాట్లు వేసిన పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయని రైతుల స్వచ్ఛందంగా ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులను రైతులు నిలదీశారు. ఆనందబాబు మాట్లాడుతూ అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నేడు రైతులు సాగునీరు అందక పొలాలను ఎండ కట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఎందుకు అందించలేకపోతున్నారని ప్రశ్నించారు. కనీసం అధికారులు సమాధానం చెప్పే పరిస్థితుల్లో కూడా లేరని అన్నారు. మరమ్మత్తుల పేరుతో పనులు తీసుకున్న

ఇరిగేషన్ ఇఇ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతులు

కాంట్రాక్టర్లు పనులు చేయడంలో జాప్యం కారణంగా నీరు పూర్తి స్థాయిలో అందట్లేదని అధికారులు చెప్పడం విడూరంగా ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం జరుగుతుందనే కోణంలో ఆలోచించిన ఆనాటి టిడిపి సిఎం చంద్రబాబు దూరదృష్టితో పట్టిసీమను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలపాటు ఏకతాటిగా సాగునీటిని అందించామని అన్నారు. ఆనాడు ఎకరాకు 42నుండి 50బస్తాల వరకు దిగుబడులు వచ్చాయని అన్నారు. నేడు పట్టిసీమ పంపులన్నీ పూర్తిగా శిథిలావస్థకు చేరాయని ఆరోపించారు. ఒకటి, రెండు మినహా మిగిలిన పంపులు దెబ్బతినగా వాటిని రిపేర్ చేయించే పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. కృష్ణాజిల్లాకు జీవనాడిగా ఉన్న పులిచింతల ప్రాజెక్టులో కూడా 40 టీఎంసీల నీటిని ముందు చూపు లేకుండా వినియోగించారని అన్నారు. అధికారులకు, ప్రభుత్వానికి రైతుల పట్ల ఎలాంటి అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. వరి నాట్లు వేసిన పంట పొలానికి నీరు అందించే విషయంపై రెండు రోజులపాటు అధికారులకు అవకాశం ఇస్తున్నామని అన్నారు. రెండు రోజుల అనంతరం స్వచ్ఛందంగా ఆయా డివిజన్లో రైతులను సమాయత్త పరిచి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెనాలి, వేమూరు నియోజకవర్గాల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

నీళ్లులేక అడుగంటిన పంట కాలువలు

# నేడు జగనన్న కాలనీ ప్రారంభోత్సవం

**- హాజరు కానున్న మంత్రి నాగార్జున, కలెక్టర్ రంజిత్ భాష, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి**

**ప్రజాశక్తి - వేటపాలెం**

రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీల ప్రారంభోత్సవంలో భాగంగా వేటపాలెం మండలంలోని కొంజేటి నగర్‌లో జగనన్న కాలనీ నేడు ప్రారంభోత్సవం చేయడానికి అధికారులు సర్వం సిద్ధం చేశారు. హౌసింగ్ పీడీ జెవిఎస్‌కె ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి, మండల ప్రత్యేక అధికారి జె రాజదేబోరాతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కాలనీ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పూర్తి చేశారు. హౌసింగ్ పీడీ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న కాలనీల ప్రారంభోత్సవానికి యుద్ధ ప్రాతిపదికన

ప్రారంభోత్సవానికి సిద్ధమైన జగనన్న కాలనీ (కొంజేటినగర్)

పనులు పూర్తి చేసామన్నారు. జిల్లా కలెక్టర్ రంజిత్ భాష మంగళవారం కాలనీలో పర్యటించి ఏర్పాట్ల గురించి అధికారులతో సమీక్షించారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాకినాడ, సామర్లకోట నందు రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల గృహాలు ప్రారంభోత్సవానికి శ్రీకారం చుడతారని అన్నారు. కార్యక్రమంలో చీరాల, పర్చూరు హౌసింగ్ డీఈలు గోవిందరెడ్డి, ఎన్ మురళి, పంచాయతీరాజ్ డిఈ స్వర్ణ శేషయ్య, ఎంపిడిఓ చింతల రూతమ్మ, తాహశీల్దారు యు అశోక్ వర్ధన్, డీఈలు శర్మ, శరత్చంద్ర, ఏఈలు సుబ్బారావు, శ్రీనివాసరావు, భాషా, రాజశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ పి రామ్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు పి శారద, కె శివలీల, ఎం శ్రీనివాసరావు ఏర్పాట్లు చేస్తున్నారు.

# విజిలెన్స్ అధికారుల విస్తృత తనిఖీలు

**◆86మంది సిబ్బంది, 38 బృంధాలుగా ఏర్పడి తనిఖీలు ◆25 మందికి రూ.86వేల అపరాధ రుసుం విధింపు**

**ప్రజాశక్తి - వేటపాలెం**

విద్యుత్ విజిలెన్స్ అధికారులు వేటపాలెం టౌన్ సెక్షన్ నందు బుధవారం విస్తృత తనిఖీలు చేశారు. విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి శ్రీనివాసరావు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె జాన్ థామస్ ఆద్వర్యంలో 14మంది అధికారులు, 72మంది సిబ్బంది, 38బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశామని అన్నారు. 3029సర్వీసులు తనికి చేసి అనుమతి లేకుండా నేరుగా విద్యుత్ చౌర్యాన్ని పాల్పడుతున్న 25మందికి రూ.86వేల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. అనుమతించిన కేటగిరి కాకుండా ఇతర కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్న ఒకరికి రూ.3వేలు, అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 24మందికి రూ83వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయని అన్నారు. విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీలు ఉండేటట్లు నిర్ధారించుకోవాలని అన్నారు. ఒక వేళ సీలు లేక పోయినా, తుప్పు పట్టి ఊడిపోయినా, వెంటనే సంభదిత విద్యుత్ సిబ్బందికి రాత పూర్వకంగా తెలపాలని పేర్కొన్నారు. సాగర తీర ప్రాంతాలలోని మీటర్లకు ఉన్న సీలు త్వరగా పాడైపోయే అవకాశం ఉన్నందున అప్పుడప్పుడు పరిశీలించుకోవాలని అన్నారు. సీలు లేకపోయినా, ఉద్దేశపూర్వకంగా తొలగించినా, గాట్లు పెట్టినట్లు గమనిస్తే విద్యుత్ చౌర్యంగా నిర్ధారించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. భారత విద్యుత్ చట్టం సెక్షన్ 135ప్రకారం పనిచేయని మీటరు నుండి విద్యుత్ వాడుకున్నా, ఉండవలసిన మీటరుకు బదులు వేరే మీటరు పెట్టి సీలు లేకపోయినా విద్యుత్ చౌర్యంగా

విజిలెన్స్ దాడుల వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

నిర్ధారణ అయినట్లే భావిస్తామని తెలిపారు. మొదటి సారి తప్పిదానికి కాపౌండింగ్ పద్ధతిలో అపరాధ రుసుం చెల్లించినచో కేసు నుండి మినహాయింపు ఉంటుందని అన్నారు. రెండవసారి తప్పిదానికి అరస్టు చేసి రిమాండుకు పంపి కఠినంగా వ్యవహరిస్తారని తెలిపారు. అపరాధ రుసుం కట్టలేని పరిస్తితులలో రెవెన్యూ రికవరి చట్టం ఉపయోగించి ఆస్తులు జప్తు చేస్తారని తెలిపారు. మొదటి సారికి తప్పిదానికి మూడు రెట్లు, రెండవసారికి తప్పిదానికి ఆరు రెట్లు జురిమానా విధించే అవకాశం విద్యత్ చట్టంలో ఉన్నదని తెలిపారు. విద్యుత్ చౌర్యం సామజిక నేరమని, విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులను పూర్తి వివరాలతో 9440812263, 9440812360, 9440812361 నెంబర్లకు నేరుగా లేదా వాట్సాప్ ద్వార సంప్రదించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ దాడులలో ఆపరేషన్ డిఈ శ్రీనివాసులు, డిఈ శ్రీనివాసరావు, డిఈ రమేష్ బాబు, డిపిఈ ఏఈ కోటేశ్వరరావు, చీరాల డివిజన్ ఆపరేషన్ ఏఈలు పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బంది శిక్షణలో మాట్లాడుతున్న పిడి శంకర్‌నాయక్

## బాధ్యతతో విధులు నిర్వహించాలి

**ప్రజాశక్తి - చీరాల**

ఉపాధి హామీ పథకం సిబ్బంది అందరూ బాధ్యతగా విధులు నిర్వహిస్తూ అభివృద్ధికి సహకరించాలని డ్వమా పిడి శంకర్ నాయక్ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందికి జిల్లా శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామస్థాయిలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమమంపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను పొందు పరుస్తూ సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిదంగా 2024-25 సంవత్సరానికి సంబంధించి పనులను గ్రామాల్లో గుర్తించాలని అన్నారు. గుర్తించిన పనులను గ్రామసభల్లో ప్రతిపాదించాలని సూచించారు. గ్రామస్థుల ఆమోదంతో వాటి నిర్వహణపై సాంకేతిక శిక్షణను రిసోర్స్ పర్సన్ ద్వారా అందించాలని అన్నారు. పనుల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పనులు చేయించే సమయంలో నిబంధనల మేరకు కొలతులు తీయడం, మస్టర్ వేయడం వంటి పనులు పర్యవేక్షించాలని అన్నారు. కార్యక్రమంలో ఎపిడిలు రాజేష్, సువార్త, మొక్కల పెంపకం నిర్వాహకురాలు శిరీష, అంబుడ్స్ మెన్ రతయ్య, విజులెన్స్ అధికారి శోభన్ బాబు, అన్ని మండలాలకు చెందిన ఎపిఓలు, సాంకేతిక, ఇంజనీర్ సహాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి



గురువారం 12 అక్టోబర్ 2023

# పేర్లే మార్పు.. ప్రయోజనం నామమాత్రమే..!

## జగన్ ప్రభుత్వంలో పథకాల అమలుపై పరిశీలన

**ప్రజాశక్తి - బాపట్ల జిల్లా**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం పలు కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. ప్రజలకు చేరువ అయ్యేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తుంది. ఇందుకోసం స్పందన, జగనన్నకు చెబుదాం, గడప గడపకు ప్రభుత్వం, జగనన్న సురక్ష ఇలా కార్యక్రమా లతో ప్రజల్లోకి వెళ్ళే ప్రయత్నాలు చేస్తుంది. పేరు ఏదైనా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులను హడావుడి చేస్తుంది. గత ప్రభుత్వం హయాంలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించేవాళ్లు. ప్రజల నుంచి అర్జీలు తీసుకునేవారు. రాష్టంలో వైసిపి అధికారంలోకి వచ్చాక దాన్ని స్పందనగా మార్చారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఇతర జిల్లా స్థాయి అధికారులు ఈ స్పందనలో పాల్గొంటున్నారు. స్పందన కార్యక్రమాలు డివిజన్, మండల స్థాయిలో కూడా జరుగుతున్నాయి. అలానే జిల్లా ఎస్పి కూడా ప్రతి సోమవారం స్పందన నిర్వహించి అర్జీలు తీసుకుంటున్నారు. స్పందన ద్వారా ఎన్ని మార్లు తమ సమస్యల పరిష్కారం కోసం తిరిగినా పెద్దగా ఫలితం ఉండడం లేదనేది అర్జీదారుల మాట. పరిష్కారానికి నోచుకోని వాటిలో ఎక్కువగా సంక్షేమ పథకాలు తమకు అందలేదని పిర్యాదులు వస్తున్నాయి. భూవివాదాలు, వివిధ కార్యాలయాల సేవలకు సంబంధించినవీ ఉంటున్నాయి. ఇలాంటివన్నీ సదరు అర్జీదారునికి విద్యుత్ బిల్లు అధికంగా ఉందని, సొంత ఇల్లు ఉందని, కారు ఉందని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఉందన్న కారణాలతో పథకాలు అందడం లేదు. వీరిలో చాలా మందికి సంబంధించి సాంకేతిక సమస్యలు, ఆన్‌లైన్ తప్పిదాలు తదితర కారణాలు ఉంటున్నాయి. దీంతో అర్జీదారులు తిరగడమే తప్ప ఫలితం పెద్దగా ఉండడం లేదు. స్పందన తరువాత ప్రభుత్వం తెచ్చిన జగనన్నకు చెబుదాం ద్వారా సిఎం జగన్

స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి ఫిర్యాదులు తీసుకుంటున్న కలెక్టర్ (ఫైల్‌ఫోటో)

తమ సమస్యలు నేరుగా వింటారని అర్జీదారులు భావించారు. కాని దీని ద్వారా అర్జీలను ఫోన్ ద్వారా ఎవరికో చెప్పడం తప్ప ఫలితం ఉండడం లేదు. ఆ తరువాత జగనన్న సురక్ష తెచ్చారు. ఇది కూడా ప్రభుత్వ పథకాలు, సేవలను ప్రజలకు అందంచడమే ధ్యేయంగా తెచ్చారు. ఇందుకోసం యావత్తు అధికార యంత్రాంగం ప్రజల వద్దకు వెళ్ళాలని ప్రభుత్వం నిర్ధేశించింది. ఎండిఒలు, తహశిల్దారు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది అంతా బృందాలుగా ప్రజల బాట పట్టారు. పూర్తిస్థాయిలో సర్వేలు చేపట్టి వారి సమస్యలు పరిష్కరించాలనేది ప్రభుత్వ ఉద్దేశం. ప్రతి సోమవారం ప్రభుత్వం కార్యాలయాల్లో జరుగుతున్న స్పందనకు తోడుగా జిల్లా అధికార యంత్రాంగం యావత్తూ మండల కేంద్రాలకు వెళ్ళి అక్కడి ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. తమ సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు ఇస్తున్నారు. అయితే అత్యధిక అర్జీలు ఎప్పటి నుంచో పరిష్కారం కాని అంశాలపై ఉంటున్నాయి. కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను విచారించి పరిష్కారం చేయాలని సూచిస్తున్నారు. కాని సమస్యల పరిష్కారం అంతంత మాత్రం గానే ఉంటుంది. దీంతో పాటు ప్రజారోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరుతో ప్రభుత్వం నెల రోజుల పాటు వైద్య శిబిరాల నిర్వహణ చేపట్టింది. వీటితో పాటు గడప గడపకు ప్రభుత్వం అనే కార్యక్రమం కూడా తెచ్చారు. దీని ద్వారా నియోజకవర్గ ఎమ్మెల్యే, పార్టీ ఇన్‌ఛార్జీ గడప గడప తిరిగి సంక్షేమ సధకాల గురించి ప్రజలకు చెప్పాలి. సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలి. ఇన్ని చేస్తున్నా ప్రజల్లో సంతృప్తి శాతం పెరగడం లేదని తెలుస్తుంది. పేర్లు మారుతున్నాయే తప్ప ఫలితం ఉండడం లేదనేది ప్రజల మాటగా ఉంది. సచివాలయ వ్యవస్థ ద్వారా కూడా ఆశించిన మేర పనులు జరగడం లేదు. రాష్టంలో సచివాలయ వ్యవస్థ వచ్చాక వీటి ద్వారా దాదాపు 500పైగా సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాని ఆచరణలో 25సేవలలోపే సచివాలయాల ద్వారా అందుతున్నాయి. ఈ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాల అమలులో పేర్లు మార్పు తప్ప ప్రజలకు జరుగుతున్న మేలు, సంతృప్తి స్థాయి లేకపోవడం గమనార్హం. సమస్యల పరిష్కారం మాట ఎలా ఉన్నా అధికారులు మాత్రం ప్రతి రోజు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. సమావేశాలు, సమీక్షలతో అధికారుల కాలం గడిచిపోతుంది.

# అందుబాటులో లేని పశువుల మందులు

## ప్రైవేటు షాపుల్లో కొనాల్సి వస్తుందని పశుపోషకుల ఆవేదన

**ప్రజాశక్తి - రేపల్లె**

మండలంలో పశువైద్యానికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వ పశువైద్యశాలల్లో మందుల కొరత పశువుల వైద్యానికి ప్రతిబంధకంగా మారింది. పశువుల పెంపకందారులపై ఆర్థికభారం పడుతోంది. ఆస్పత్రుల్లో పశువైద్యానికి అవసరమైన మందులు పూర్తిస్థాయిలో లేకపోవటంతో వైద్యసేవలు అరకొరాగా అందుతున్నాయి. రైతులు మందులను ప్రైవేటుగా కొనుగోలు చేసుకుంటేనే పశు వైద్యులు వైద్యం చేసే పరిస్థితులు ఉన్నాయి. దీంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పశువైద్యానికి అవసరమైన మందుల కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా బడ్జెట్ విడుదల చేయటంతో ఈ పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయనే విమర్శ వినిపిస్తోంది. దీంతో పశువుల ఆస్పత్రులల్లో మందులకు గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి. రెండు నెలల నుండి రావాల్సిన మందులు ఇప్పటి వరకు రాలేదు. చాలా మందులు ప్రైవేట్‌గా కొనుగోలు చేస్తున్నామని పాడిరైతులు తెలిపారు. పశువుల మందుల కొరత, అందుబాటులో లేని డాక్టర్ల వల్ల పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పశు సంవర్ధకశాఖ డిస్పెన్సరీలు తెరిచి ఉంచాలి. మధ్యాహ్నం ఒక గంట భోజన విరామం మినహాయింపు ఉంటుంది. కానీ చాలాచోట్ల సమయపాలన పాటించడం లేదు. వైద్యుల దగ్గర నుంచి దిగువ స్థాయి సిబ్బంది వరకు అందరూ జిల్లా కేంద్రం, మండల కేంద్రాల నుంచే రాకపోకలు సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ఆస్పత్రుల్లో సక్రమంగా సేవలు అందడం లేదని పశు పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో

రేపల్లె ప్రభుత్వ వెంటర్నరీ వైద్యశాల

సేవలు అందడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పశుపోషకులు ఆరోపిస్తున్నారు. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పశు సంవర్ధక శాఖను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని పశు పోషకులు కోరుతున్నారు. ప్రజాశక్తి పరిశీలించగా పశువైద్య సిబ్బంది నిర్లక్ష్యం, పాడిరైతుల కష్టాలు వెలుగుచూశాయి.

# లింగ వివక్షను రూపుమాపాలి

**ప్రజాశక్తి - బాపట్ల**

బాలికల హక్కుల సాధనకు లింగ వివక్షను రూపుమాపాలని విజయవాడ వాసవ్య మహిళా మండలి అధ్యక్షులు కె విజయ అన్నారు. బాలికా దినోత్సవం సందర్భంగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ, ఉమెన్ ఎంపవర్ మెంట్ కమిటీ, నేషనల్ సర్వీసెస్ స్కీం యూనిట్-3 సంయుక్తంగా బాలిక దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఆడపిల్లల పట్ల వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేసినపుడే ఆడ, మగ మధ్య వ్యత్యాసాలు తొలగిపోతాయని అన్నారు. బాలికలను గౌరవిస్తే తల్లిని గౌరవించినట్లేనని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామ్మోహనరావు, గెల్లి దిలీప్

బిఇసి సదస్సులో మహిలా మండలి అధ్యక్షులు కె విజయ

కుమార్, సంయుక్త కార్యదర్శి కొమ్మినేని హరిపద్మప్రసాద్, కోశాధికారి తాళ్లూరి రామకృష్ణారావు, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ జె వెంకటలక్ష్మి, ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ జె లక్ష్మీలలిత, ప్రిన్సిపాల్ షేక్ నజీర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్యక్షురాలు వై శృతి, ఎన్ రమాదేవి, సిహెచ్ సుబ్రమణ్యం, కెవిఎల్ఎన్ ఆచార్యులు నాగమల్లేశ్వరరావు, వి అరుణ, ప్రొఫెసర్ నిరంజన్ బాబు పాల్గొన్నారు.

పాఠశాలకు వంటపాత్రలు అందజేస్తున్న కొల్లా సుభాష్

## వంట సామగ్రి పంపిణీ

**ప్రజాశక్తి - పర్చూరు**

మండలంలోని నాగులపాలెం ప్రాథమిక పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన వంట సామాగ్రి మాజీ జెడ్‌పిటిసి కొల్లా సుభాష్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ప్రసాద్ బాబు అధ్యక్షతన జరిగిన పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో సుభాష్ మాట్లాడారు. వంట పాత్రలు అందజేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసరి సుధారాణి, ఎంపిటిసి మెరుగోలు సరోజిని, టీచర్ యు రాధిక, పాఠశాల పూర్వ విద్యార్ధి మెరుగోలు బెన్యామిన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆటోలను తనిఖీ చేస్తున్న డిఎస్‌పి వెంకటేశులు

## వాహనాలు తనిఖీ

**ప్రజాశక్తి - బాపట్ల రూరల్**

ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించ రాదని డిఎస్పీ వెంకటేశులు అన్నారు. మండలంలోని హైదర్‌పేట జాతీయ రహదారిలో బుధవారం ఆయన వాహనాలు తనిఖీ చేశారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి ప్రయాణిస్తున్న అటోని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని చెప్పారు. ఆయనతో పాటు రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్సై వీరారెడ్డి, పట్టణ ఎస్సై సింగయ్య పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎంపిపి యారం వనజ

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

**ప్రజాశక్తి - కర్లపాలెం**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలని ఎంపిపి యారం వనజ అన్నారు. మండలంలోని ఎట్రావారిపాలెం వీరబ్రహ్మేంద్ర ద్వితీయ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని అన్నారు. గెలుపు ఓటములు సాధారణంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం క్రీడా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 11నుండి 13వరకు జరిగే ఈ పోటీలలో మొదటి బహుమతి రూ.20,116ను గాదె మధుసూధనరెడ్డి, 2వ బహుమతి రూ.15,116 మునిరెడ్డి, మూడవ బహుమతి రూ.10,116 ఎట్రా సాయికు మార్‌రెడ్డి తదితర బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు.

చిత్రలేఖన పోటీల్లో బాలికలకు బహుమతుల అందజేత

## ఘనంగా బాలల దినోత్సవం

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాలలో సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు డ్రాయింగ్ పోటీలు బుధవారం నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎస్-ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి వెంకటరత్నం మాట్లాడుతూ బాలికలను ప్రతి ఒక్కరు గౌరవించాలని అన్నారు. తల్లిదండ్రులు బాలికలను చదువుల్లో ముందుకు నడిపించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. బాల్య వివాహాలకు దూరంగా ఉంచి సమాజం పట్ల అవగాహన కలిగే విధంగా చూడాలన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సి రామకోటేశ్వరరావు, పాఠశాల కరెస్పాండెంట్ పి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# బాపట్లకు జాతీయస్థాయి అవార్డు

- 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' అవార్డుకు ప్రాథమిక స్థాయిలో ఎంపిక
- వెల్లడించిన కలెక్టర్

**ప్రజాశక్తి - బాపట్ల జిల్లా, వేటపాలెం**

'ఒక జిల్లా - ఒక ఉత్పత్తి అవార్డు' (ఓడిఓపి)కి జాతీయస్థాయిలో బాపట్ల జిల్లా ప్రాథమిక దశలో ఎంపికైందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా వెల్లడించారు. జాతీయ అవార్డు నామినేషన్ పరిశీలనలో భాగంగా ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం బుధవారం బాపట్ల జిల్లాకు వచ్చారు. ముందుగా చీరాల లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న కేంద్ర బృందం సభ్యులకు పుష్పగుచ్ఛాలతో కలెక్టర్ అభినందనలు తెలిపారు. నామినేషన్ కు సంబంధించిన దస్త్రాల పరిశీలన ప్రక్రియ దాదాపు అర్థగంట సేపు సాగింది. కేంద్ర బృందం కోఆర్డినేటర్ ఆరాధన శర్మ కలెక్టర్‌తో మాట్లాడారు. జిల్లాలో మత్స్య పరిశ్రమ, ఉత్పత్తులు, ఎగుమతులపై కేంద్ర బృందం సభ్యులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లా కలెక్టర్ వివరిస్తూ కేంద్ర బృందానికి దస్త్రాలను అందజేశారు.

'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి అవార్డు'ను నవంబర్ నెలాఖరులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించనుందని కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. జాతీయస్థాయి అవార్డు కోసం దేశవ్యాప్తంగా 540 జిల్లాల నుంచి వేలాది నామినేషన్లు కేంద్రానికి వచ్చాయన్నారు. ప్రాథమిక పరిశీలనలో దేశవ్యాప్తంగా కేవలం 64 జిల్లాలే ఎంపికయ్యాయన్నారు. అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 14 జిల్లాలు ఎంపికైనట్లు కేంద్రం నుంచి సమాచారం వచ్చిందన్నారు. ప్రాథమిక పరిశీలనకు బాపట్ల జిల్లా ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. అవార్డు నామినేషన్ క్షేత్రస్థాయి పరిశీలన కోసం కేంద్ర బృందం జిల్లాకు వచ్చిందన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన తదుపరి 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' జాతీయ అవార్డును కేంద్ర ప్రభుత్వం నవంబర్ నెలాఖరులో ప్రకటిస్తుందన్నారు. అనంతరం కేంద్ర బృందం కోఆర్డినేటర్ ఆరాధన శర్మ, బృందం సభ్యులు బాపట్ల మండలం అడవి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. మత్స్య శాఖ ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులతో ముఖాముఖిగా బృందం సభ్యులు మాట్లాడారు. పాండురంగాపురంలో బయో ఫ్లాక్ టెక్నాలజీతో రొయ్యల పెంపకం, రొయ్యల హేచరీలు, గాయత్రి హేచరీలను బృందం పరిశీలించింది. వినూత్న సాంకేతిక విధానం, మెలకువలతో ఆక్వా సాగు పద్ధతులను బృందం తనిఖీ చేసింది. అనంతరం వెదుళ్ళపల్లి రాయల్ మెరైన్ ప్రాసెసింగ్ ప్లాంట్, వేటపాలెం మండలంలోని ఫిష్ ఆంధ్ర కియాస్కో దుకాణాల నిర్వహణ, విక్రయాలను బృందం పరిశీలించింది. క్షేత్రస్థాయిలో పరిశీలన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని కేంద్ర బృందం కోఆర్డినేటర్ ఆరాధన శర్మ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా మత్స్య శాఖ అధికారి డాక్టర్ పి సురేష్, ఖాదీవిలేజ్ ఇండస్ట్రీస్ సీఈఓ వివిఆర్ విఆర్ నాయక్, జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ, జిల్లా పరిశ్రమల అధికారి మదన్ మోహన్ శెట్టి, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యతోనే భావి జీవితానికి బాటలు

**కలెక్టర్ పి.రంజిత్‌బాషా**

**ప్రజాశక్తి-చీరాల**

విద్యతోనే భావి జీవితానికి బాటలు వేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం చీరాల పట్టణంలోని యార్లగడ్డ అన్నపూర్ణమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ హాజరై.. మాట్లాడారు. బాలికల అభ్యున్నతికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. మంచి వాతావరణంలో బాలికలు ఆరోగ్యంగా ఎదగడానికి, ఆడ పిల్లల రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. బాల్యవివాహాల నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పురుషుల కంటే మహిళలు ఏమాత్రం తక్కువ కాదనే విషయాన్ని గుర్తించి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. మీకున్న హక్కులు, బాధ్యతలు తెలుసుకొని మీ ఆలోచన పరిమితులను పెంచుకోవాలన్నారు. చట్టాలపై అవగాహనతోనే మీ భావి జీవితాన్ని చక్కగా నిర్మించుకోవచ్చన్నారు. విద్యారంగాల్లో బాలికలు మరింతగా రాణించాలని, తద్వారా అన్నిరంగాలలో అభివృద్ధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. విద్య అనంతరం ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేలా అధ్యాపకులు చర్యలు తీసుకోవాలన్నారు. భ్రూణహత్యలు జిల్లాలో పూర్తిగా తగ్గాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో 69 శాతం మంది రక్తహీనతతో కౌమార దశ బాలికలు, మహిళలు బాధపడుతున్నారని వివరించారు. ఇంటివద్దనే లింగభేదం లేకుండా పిల్లలను పెంచేలా ప్రజల ఆలోచనలు మారాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలను గ్రామాలలో అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డా.వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జి ఆర్.డి.ఓ ఉమాదేవి, స్థానిక తహశీల్దార్ ప్రభాకర్, ప్రిన్సిపాల్ సిహెచ్.రమణమ్మ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

**ప్రజాశక్తి-చీమకుర్తి**

పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ప్రకాశంజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 బేస్బాల్ సెలక్షన్లు జరిగాయి. బుధవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జరిగిన జిల్లా పోటీలలో పాల్గొనే విద్యార్థులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ డాక్టర్ బి జవహర్, పర్యవేక్షణ పీడీలు వెంకటరావు, సురేంద్ర, కౌసల్య, నరసింహారావు, స్కూలు పిఇటి దాసరి శ్రీనివాసరావు, ఏర్పాట్ల దాత మందపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి

- విఒఎల సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి మహేష్ - ముగిసిన ధర్నా

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

బాపట్లలో ర్యాలీ చేస్తున్న విఒఎలు

విఒఎలకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని ఎపి వెలుగు విఒఏ సంఘ జిల్లా అధ్యక్షులు దాసరి మహేష్ డిమాండ్ చేశారు. ఏపీ వెలుగు విఒఏ ఉద్యోగుల సంఘం, ఏపీ మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఒంగోలు కలెక్టరేట్ వద్ద రెండో రోజు ధర్నా జరిగింది. ధర్నాను ప్రారంభించిన జిల్లా కార్యదర్శి దాసరి మహేష్ మాట్లాడుతూ విఒఏల మెర్జ్ ఆపాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలన్నారు. లోకో యాప్ వర్క్ కోసం 5జి మొబైల్‌ను ప్రభుత్వం ఇవ్వాలన్నారు. వాలంటీర్ ఐడితో విఒఏతో పని చేయించరాదన్నారు. విఒఏ ఐడి ద్వారానే పని చేయించాలని, 15 సంఘాల లోపు ఉన్న వారికి వేతనాలు చెల్లించాలన్నారు. ఉపాధి కోల్పోయిన విఒఏలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కూరగాయలు, ఆకుకూరల విత్తనాలు, గొర్రెలు మేకలు, కోళ్ళు వంటివి పొదుపు సంఘాల మహిళలతో కొనిపించే పద్ధతి ఆపాలన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజస్, గాయత్రి, కాశీరత్నం, పద్మావతి, నాగేశ్వరరావు, ఆనంద్, విజయలక్ష్మి, విఒఏ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాపట్లలో భారీ ర్యాలీ

**బాపట్ల:** రాష్ట్ర ప్రభుత్వం విఓఏలకు ఇచ్చిన మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని విఓఏల సంఘం జిల్లా కార్యదర్శి కుంచాల లక్ష్మి అన్నారు. బాపట్లలో విఓఏలు చేపట్టిన 36 గంటల ధర్నా కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ధర్నా కార్యక్రమానికి విఓఏల సంఘం జిల్లా అధ్యక్షులు టి. పుణ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ధర్నాను ఉద్దేశించి కుంచాల లక్ష్మి మాట్లాడారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ విఓఏల సమస్యల పరిష్కారం కోసం విఓఏల సంఘం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా గ్రూపుల్లో మహిళల స్వయంశక్తిని అభివృద్ధి చేయడంలో యానిమేటర్ల భూమిక వెలకట్టలేనిదన్నారు. అలాంటి యానిమేటర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. ఐక్యంగా పోరాటం చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ధర్నా అనంతరం విఓఏల సంఘం జిల్లా నాయకులు కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యానియన్ జిల్లా నాయకులు జె.జ్యోతి లక్ష్మి, పద్మ, కష్టకుమారి, చిన్ని, ఐద్వా నాయకురాలు సుభాషిని, ఆర్య పాల్గొన్నారు.

# రైతులకు గరిష్ట లబ్ధి చేకూరేలా చర్యలు

**కలెక్టర్ దినేష్‌కుమార్**

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

చేయూత, ఆసరా పథకాలలో పాడి పశువులను కొనుగోలు చేసిన లబ్దిదారులను జెపివికి అనుసంధానించడం ద్వారా పాడి రైతులకు గరిష్ట లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం జగనన్న పాల వెల్లు పథకం అమలు, పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ పథకం లక్ష్యాలు, ఒనగూరే లబ్దిపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతీ ఏఎంసియు (పాలకేంద్రం)లో 11 మంది ప్రమోటర్లు, సెక్రటరీ సమర్ధవంతంగా పనిచేసేలా చూడాలని నిర్దేశించారు. రాబోయే రెండు వారాల్లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అందరి మధ్య సమన్వయం చేసి మెరుగైన ఫలితాలను సాధించాలని డిసిఒ, జెపివి నోడల్ ఆఫీసర్‌ను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిసిఒ/జెపివి నోడల్ ఆఫీసర్ పి. రాజశేఖర్, జడ్పీ సిఇఒ బి.జాలిరెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బేబీరాణి, ఏపీ డిడిసిఎఫ్, అమూల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించాలి

- వ్యవసాయ ఖర్చులకు 50 శాతం అదనంగా సాధించడమే ఘనమైన నివాళి
- డాక్టర్ స్వామినాథన్ సంతాప సభలో వక్తలు పిలుపు

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

డాక్టర్ స్వామినాథన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రైతులు పండించిన పంటల సమగ్ర వ్యవసాయ ఖర్చులకు 50 శాతం కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని, చట్టబద్ధత కల్పించే వరకు చేసే పోరాటమే వ్యవసాయ రంగ నిపుణులకు ఇచ్చే ఘన నివాళి అని పలువురు వక్తలు తెలిపారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో దేశ హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎర్నేని నాగేంద్రనాథ్, సాగునీటి రంగ నిపుణులు, బహు గ్రంథకర్త చెరుకూరి వీరయ్య సంతాప కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగ నిపుణుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడారు. వ్యవసాయ రంగ దేశమైన భారతదేశానికి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎర్నేని నాగేంద్రనాథ్, సాగునీటి రంగ నిపుణులు చెరుకూరి వీరయ్య లేని లోటు దేశానికే కాకుండా, దేశ వ్యవసాయ రంగానికి, రైతాంగానికి తీరని లోటన్నారు. ఆహార కొరతతో సంక్షోభంలో కూరుకుపోయిన దేశాన్ని రక్షించేందుకు అధిక దిగుబడినిచ్చే గోధుమ, వరి విత్తనాలను అభివృద్ధి చేసి దేశానికి అందించారన్నారు. ఆయన రూపొందించిన పంటలకు సమగ్ర వ్యవసాయ ఖర్చులకు 50 శాతం అదనంగా పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలనే సిఫార్సులు నేడు సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగానికి సంజీవని వంటివన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వస్తే ప్రజలకు ఆహారం భారతీయులు పెట్టలేరని బ్రిటిష్ పాలకులు ఎగతాళి చేసే స్థాయి నుండి దేశం నుండి ఆహార ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి వ్యవసాయ రంగాన్ని స్వామినాథన్ అభివృద్ధి చేశారని అన్నారు. స్వామినాథన్ సిఫార్సులను సాధించుకోవడంతో పాటు చట్టబద్ధత చేసుకోవటమే మన ఇచ్చే ఘన నివాళి అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కె వీరారెడ్డి, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, ఓ పి డి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్, ఏపీ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్ రావిపాటి ప్రసాద్ రావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, రైతు నాయకులు ఉప్పుటూరి ప్రకాశ రావు, పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు బి.పద్మ, ఎఐకెకెఎంఎస్ నాయకులు భీమవరపు సుబ్బారావు, పిన్నిక శ్రీను, ఐపిఎల్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు కె హనుమంతరావు, పాల కేంద్రం అధ్యక్షులు కాట్రగడ్డ వెంకటకృష్ణ, రిటైర్డ్ ఈఈ సుబ్రమణ్యం పాల్గొన్నారు.